మాట్లాడుతున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ సంబురాలు

జెండా వందనం చేస్తున్న నాయకులు

పెద్దపల్లి, జూన్3: తెలంగాణ దశాబ్ది ప్రగతి ఉత్సవాల ముగింపు సందర్భంగా పెద్దపల్లిలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో సోమవారం వేడుకలు నిర్వహించారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, దాసరి మనోహర్‌రెడ్డి జాతీయ జెండా, పార్టీ జెండా ఎగరవేశారు. అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధితో పాటు భవిష్యత్ కార్యాచరణపై సమావేశం నిర్వహించి, పలు అంశాలను చర్చించారు. బీఆర్ఎస్ అధినేత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిదిన్నరేండ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, నాయకులు జెడ్పీటీసీలు గంట రాములు, నారాయణ, రఘువీర్ సింగ్, బండారి శ్రీనివాస్, గోపు ఐలయ్య యాదవ్, పీటీ స్వామి, ఉప్పు రాజ్‌కుమార్, మార్కు లక్ష్మణ్, ఉష పాల్గొన్నారు.

దవాఖానలో పండ్లు పంపిణీ

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 3: దశాబ్ది ప్రగతి ఉత్సవాల్లో భాగంగా సోమవారం గోదావరిఖనిలోని మెడికల్ కళాశాల దవాఖానలో రోగులకు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పండ్లు పంపిణీ చేశారు. తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మెడికల్ కళాశాల మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

వేడుకలకు హాజరైన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ రాయని రామారావు, S/o పుల్లారావు గారు, చీకురాయి సబ్ రోడ్, సాంబయ్య తోట లొకాలిటీ పెద్దపల్లి V/o. పెద్దపల్లి (M) లో గల Open Plot in సర్వే నెంబరు: 684 కి సంబంధించిన 242.00 Sq.Yrds లో గల ఆస్తిని బండ రాజేంద్ర ప్రసాద్ S/o. రామచంద్రం గారి వద్ద నుండి Regd. Sale Deed No. 731/2021 Dt: 20-01-2021 ద్వారా కొనుగోలు చేసి ఉంటిరి. బండ రాజేంద్ర ప్రసాద్ S/o. రామచంద్రం గారు అట్టి ఆస్తిని శ్రీమతి కనపర్తి విజయ భర్త: Laxmanachary గారి వద్ద నుండి Regd. Sale Deed No. 4681/2008 Dt: 10-12-2008 ద్వారా పొంది ఉంటిరి. శ్రీమతి కనపర్తి విజయ అట్టి ఆస్తిని Regd. Sale Deed No. 2416/2002 మరియు దాని సవరణ దస్తావేజు No. 4674/2008 ద్వారా కొనుగోలు చేసి ఉంటిరి. బండ రాజేంద్ర ప్రసాద్ నా క్లయింట్ రాయని రామారావు గారికి Registration సమయమున అన్ని Original లింక్ డాకుమెంట్స్ ను స్వాధీనపరిచి ఉంటిరి. కానీ లింక్ డాక్యుమెంట్ Original Regd. Sale Deed No. 4681/2008 Dt: 10-12-2008 నా క్లయింట్ ధర్మారం village కి పోవుచుండగా ఎక్కడో పడిపోయి ఉన్నది. దీనికి సంబంధించిన నా క్లయింట్ పోలీస్ స్టేషన్ ధర్మారంలో కంప్లైంట్ చేసి ఉంటిరి. కావున Original Link Document No. 4681/2008 Dt: 10-12-2008 ఎవరికైనా దొరికినచో దిగువ తెలుపబడిన అడ్రస్‌కి 7 రోజులలో అందచేయగలరు, మరియు ఇట్టి ఆస్తి పై ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు కానీ అక్షేపణలు కానీ ఉన్నచో ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజులలో తెలియజేయగలరు మరియు తరువాత వచ్చు అభ్యంతరములు చెల్లనేరవు.

Sd/- **S.V. Rama Devi,** Advocate
Flat No. 503, Aditya Towers, Shankargunj, Peddapalli. Cell: 9963151859.

తాటి చెట్టు తొలగించాలని వినతి

మంథని, జూన్ 3: పట్టణంలోని మర్రివాడలో ఇళ్ల మధ్య ఉన్న తాటి చెట్టును తొలగించాలని మంథని ఎక్సైజ్ సీఐకి వినతి పత్రాన్ని అందించినట్లు మోహ్మద్ సర్దార్‌ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాకాలంలో ఈదురు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, ఈదురు గాలులకు ఇళ్ల మధ్యలో ఉన్న ఈ తాటి చెట్టు ఎప్పుడు కూలుతుందో అని భయంగా ఇక్కడి ప్రజలు ఉంటున్నారన్నారు. అధికారులు వెంటనే స్పందించి తాటి చెట్టును తొలగించాలని కోరినట్లు ఆయన తెలిపారు.

పరామర్శ

జూలపల్లి, జూన్ 3 : జూలపల్లిలో పేద కుటుంబానికి చెందిన గంగిపెల్లి వజ్రమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. 'నేనున్నా' స్వచ్ఛంద సేవా సంస్థ తరపున ఆర్థిక సాయం చేసి సానుభూతిని తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు గంగిపెల్లి శ్రీనివాస్, అంకూస్, మేర శ్రీనివాస్, నగునూరి నారాయణ, గంగిపెల్లి భూమయ్య పాల్గొన్నారు.

5న పరిష్కార వేదిక

పెద్దపల్లి, మే3: జిల్లా కేంద్రంలోని పెద్దపల్లి సర్కిల్ కార్యాలయంలో ఈనెల 5న విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఎస్ఈ బొంకూరి సుదర్శనం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త మీటర్ ఇవ్వడంలో జాప్యం, బిల్లులో లోపాలు, కేటగిరి మార్పు, లోఓల్టోజీ, లూజ్ లైన్లు, తదితర విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవటానికి బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగే ఈ వేదికను విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

స్క్రాప్ వాహనాల పట్టివేత

జ్యోతినగర్, జూన్ 3: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అక్రమ స్క్రాప్ తరలింపు స్థానికంగా పరిపాటిగా మారింది. సోమవారం రెండు టాటా ఏసీ ట్రాలీ ఆటోల్లో అక్రమంగా తరలిస్తున్న లక్షలాది రూపాయాల విలువైన ఇనుప స్క్రాప్‌ను ఎన్టీపీసీ పోలీసులు ఎన్టీపీసీలో పట్టుకున్నారు. పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో పోలీసులకు స్క్రాప్ వాహనాలు పట్టుబడగా పోలీస్టేషన్‌కు తరలించారు. అలాగే వాహన డ్రైవర్లను కూడ పోలీసు ఆదుపులో ఉన్నారు. పట్టుకున్న స్క్రాప్‌పై పోలీసులు విచారణ చేపడుతున్నట్లు తెలిసింది.

విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

మంథని రూరల్, జూన్ 3: మండలంలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన పర్శవేణి సంజయ్‌కుమార్‌కు చెందిన ఎద్దు విద్యుత్ షాక్‌తో సోమవారం మృతి చెందింది. మేతకు వెళ్లిన ఎద్దు వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలకు తాకి కరెంట్ షాక్‌తో మృతి చెందిందని రైతు సంజయ్‌కుమార్ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327729-All
CHANGE OF NAME
★Pakala Sathaiah S/o Narsaiah H.No. 8-89, V/o Rechapally Sarangapur mandal Jagitial Dist. My spouse Name Venkata Lakshmi (Old Name) my spouse Name changed as Pakala Venkavva W/o Sathaiah.
NTK-311490
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

కౌంటింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

- పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్
- జేఎన్టీయూలో ఏర్పాట్ల పరిశీలన

రామగిరి : మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

రామగిరి, జూన్ 3: లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మండలంలోని జేఎన్‌టీయూ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని ఎన్నికల సాధారణ పరిశీలకుడు రావీష్ గుప్తా, అదనపు కలెక్టర్లు జే అరుణ శ్రీ, జీవీ శ్యామ్ ప్రసాద్‌లతో కలిసి సోమవారం పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ హాల్, మంథని, పెద్దపల్లి, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి కౌంటింగ్ హాళ్లను తనిఖీ చేశారు. ఈవీఎం కౌంటింగ్, 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ఎన్నికల కమిషన్ షెడ్యూలు ప్రకారం పకడ్బందీగా నిర్వహించేందుకు అన్నీ సిద్ధం చేశామని వివరించారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌కు కౌంటింగ్ హాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి హాలులో 14టేబుళ్లు, కౌంటింగ్ విధులు నిర్వహణకు ప్రతి కౌంటింగ్ హాలు వద్ద 81 మంది సిబ్బందిని ఏర్పాటు చేశామని వివరించారు. ప్రతి టేబుల్ వద్ద సూపర్‌వైజర్, అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్, గ్రూప్ డీ ఉద్యోగి ఉంటారని వెల్లడించారు. ప్రతి కౌంటింగ్ హాలు వద్ద అవసరానికి మించి అదనపు బృందాలను సిద్ధంగా ఉంచామని చెప్పారు.పెద్దపల్లి, మంథని అసెంబ్లీ సెగ్మెంట్లలో 21 రౌండ్లు, ధర్మపురి, రామగుండం సెగ్మెంట్లలో 19 రౌండ్లలో కౌంటింగ్ ఉంటుందని వివరించారు. ఈటీబీపీఎస్ ఓట్ల లెక్కింపు కోసం 10 స్కానింగ్ టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ఫలితాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు అవసరమైన సిబ్బందిని నియమించామని చెప్పారు. కౌంటింగ్ సెంటర్ వద్ద మీడియా పాయింట్‌ను ఏర్పాటు చేశామని వివరించారు.

కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ

జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో కౌంటింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాధారణ ఎన్నికల పరిశీలకులు రావిష్ గుప్తా, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్లు జేఅరుణ శ్రీ, జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్, దివాకర్ శిక్షణ శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ర్యాండమైజేషన్ చేపట్టి అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా కౌంటింగ్ సిబ్బందిని కేటాయించామని తెలిపారు. కౌంటింగ్ రోజు ఉదయం 5 గంటలకు టేబుళ్ల వారీగా కౌంటింగ్ సిబ్బందిని కేటాయించనున్నట్లు వివరించారు. నిర్ణీత సమయానికి ముందే సిబ్బంది గుర్తింపు కార్డులతో కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. కౌంటింగ్ హాలులోకి సెల్‌ఫోన్ అనుమతి లేదని స్పష్టం చేశారు. ప్రతి సెగ్మెంట్ కౌంటింగ్ హాలులో 14 టేబుళ్లు ఉంటాయనీ, వీటి వివరాలను కంప్యూటర్‌లో నమోదు చేసేందుకు నలుగురు ఆపరేటర్లను నియమించామని తెలిపారు. వీరి మధ్య మెరుగైన సమన్వయం కోసం కలర్ డ్రెస్ కోడ్ ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 7.30 గంటలకు ఎన్నికల పరిశీలకులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ ఓపెన్ చేస్తామని తెలిపారు. కంట్రోల్ యూనిట్‌లో నమోదైన మొత్తం ఓట్లు, ఫారం 17సీ పార్ట్ 1తో సరిపోయిన నేపథ్యంలో రిజల్ట్ బటన్ నొక్కి కౌంటింగ్ ఏజెంట్లకు ఫలితాలు చూపిస్తూ కౌంటింగ్ సూపర్‌వైజర్లు సదరు వివరాలను ఫారం 17సీ పార్ట్ 2లో కార్బన్ కాపీతో నమోదు చేయాలన్నారు. మొత్తం 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారన్నారు. కౌంటింగ్ ఏజెంట్ల సంతకాలు తీసుకొని సదరు కాపీలను సహాయ రిటర్నింగ్ అధికారికి సమర్పించాలని సూచించారు.

సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

పెద్దపల్లి, జూన్3: జిల్లాలో జరిగే లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో ఎన్నికల సాధారణ పరిశీలకుడు రావీష్ గుప్తా, అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్‌తో కలిసి ఆన్ లైన్ ద్వారా కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో పెద్దపల్లి, మంథని, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ ప్రక్రియ రామగిరిలోని మంథని జేఎన్టీయూ కళాశాలలో ఉంటుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు, 4 అసెంబ్లీ సెగ్మెంట్ల ఓట్ల లెక్కింపు కోసం ర్యాండమైజేషన్ ద్వారా అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కౌంటింగ్ సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 81 మంది సిబ్బందిని ఆన్‌లైన్ సాఫ్ట్ వేర్ వినియోగించుకొని పారదర్శకంగా కేటాయించామని పేర్కొన్నారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో డీ శ్రీనివాస్, ఎలక్షన్ డీటీ ప్రవీణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీ శ్రీనివాస్

మూడంచెల భద్రత

- 733 మంది అభికారులు, సిబ్బంది, 6 స్పెషల్ పార్టీలు, 2 ప్లటూన్‌ల కేంద్ర బలగాలతో బందోబస్తు
- లెక్కింపు అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు
- రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్
- కౌంటింగ్ కేంద్రం వద్ద భద్రత పర్యవేక్షించిన సీపీ
- అధికారులకు పలు సూచనలు జారీ

రామగిరి, జూన్ 3:మంథని జేఎన్‌టీయూ కళాశాల కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు రామగుండం సీపీ ఎం శ్రీనివాస్ తెలిపారు. జేఎన్‌టీయూలోని కౌంటింగ్ కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లను సోమవారం పర్యవేక్షించారు. అనంతరం పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా ముగిదాకా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీసీ కెమెరాలు పని చేస్తున్నాయో లేదో ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలన్నారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రజలు, ఎన్నికల సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రధాన ఏజెంట్లకు, కౌంటింగ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. రామగిరిలోని జేఎన్‌టీయూ కళాశాలలోని కౌంటింగ్ కేంద్రం వద్ద ఏసీపీలు-5, సీఐలు -16, ఎస్ఐలు 36, ఏఎస్ఐలు 99, కానిస్టేబుళ్లు 102, మహిళా హెడ్ కానిస్టేబుళ్లు 22, హోంగార్డులు 87, మొత్తం 365 మంది, స్పెషల్ పార్టీలు 83, 1 ప్లటూన్ కేంద్ర బలగాల సిబ్బందిని కౌంటింగ్ బందోబస్తు విధుల్లో ఉంటారని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో మంగళవారం ఉదయం 6 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఎవరు కూడా పటాకులు కాల్చరాదని, రిటర్నింగ్ అధికారి జారీ చేసిన ఫొటో గురిపు కార్డు భద్రతా సిబ్బందికి చూపిస్తేనే లోపలకి ప్రవేశం ఉంటుందన్నారు. గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. నిబంధనలు ధిక్కరిస్తే ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. పెద్దపల్లి డీసీపీ చేతన, గోదావరిఖని ఏసీపీ రమేశ్, పెద్దపల్లి సీపీ కృష్ణ, స్పెషల్ బ్రాంచి ఏసీపీ రాఘవేంద్ర రావు, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, సీఐలు, ఎస్సైలు తదితరులున్నారు.

'ఖని'లో రెస్టారెంట్లపై మెరుపు దాడులు

- పాడైన చికెన్ పదార్థాలు తయారు చేస్తున్నట్లు గుర్తింపు..
- అప్పటికప్పుడే జరిమానాలు విధించిన అధికారులు

రెస్టారెంట్‌లో తనిఖీలు చేస్తున్న బల్దియా సిబ్బంది

కోల్‌సిటీ, జూన్ 3: నాణ్యత లేని మాంసాహార పదార్థాలు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న రెస్టారెంట్లపై నగర పాలక సిబ్బంది మెరుపు దాడులకు దిగారు. కార్పొరేషన్ కమిషనర్ నీహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు ప్రజారోగ్య విభాగం సిబ్బంది సోమవారం బృందాలుగా వీడి రెస్టారెంట్లలో తనిఖీలు చేపట్టారు. స్థానిక ఐబీ కాలనీలోని వైష్ణవి రెస్టారెంట్‌లో తనిఖీలు చేయగా నిల్వ ఉంచి పాడైపోయిన చికెన్, గడువు తేదీ దాటిపోయిన పదార్థాలతో ఆహారం తయారు చేయడాన్ని గుర్తించి రూ.10వేల జరిమానా విధించారు. చట్ట ప్రకారం సదరు రెస్టారెంట్‌పై చర్యలు తీసుకోవడానికి ఫుడ్ సేఫ్టీ అధికారులకు నివేదికలు పంపించనున్నట్లు కమిషనర్ తెలిపారు. నగర పాలక సిబ్బంది రెస్టారెంట్లలో తనిఖీలు చేస్తున్నారని తెలిసి గోదావరిఖనిలోని పలు ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు అర్ధంతరంగా మూసివేశారు. చాలా రోజులుగా నగరంలోని ఆయా రెస్టారెంట్లలో పురుగులు పడిన బిర్యానీలు, పాడైన చికెన్‌తో ఆహార పదార్థాలు విక్రయిస్తూ నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలు ఇస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుకుంటున్నారని ఫిర్యాదులు ఉన్నాయి. ఆహార కల్తీ నియంత్రణ అధికారుల పర్యవేక్షణ లోపంతో రెస్టారెంట్ల నిర్వాహకులు నాణ్యత లేని ఆహార పదార్థాలు విక్రయిస్తున్నారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో నగర పాలక కమిషనర్ సిబ్బందిని పురమాయించడంతో సోమవారం నగరంలోని రెస్టారెంట్లలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఐతే వీటిలో కేవలం ఒక్క రెస్టారెంట్‌కు మాత్రం భారీగా జరిమానా విధించారు. మిగతా రెస్టారెంట్లతోపాటు ఫాస్ట్‌ఫుడ్ రెస్టారెంట్లు, క్యాంటీన్లలో కూడా నిత్యం తనిఖీలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. తనిఖీల్లో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శ్యామ్, నాగభూషణం, సునీల్, హెల్త్ అసిస్టెంట్లు కిరణ్, వైకుంఠం,ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ మధుకర్ పాల్గొన్నారు.

పాత కక్షలతోనే కాంగ్రెస్ నాయకుడిపై దాడి

- చికిత్స పొందుతూ నరేశ్ మృతి
- ఆరుగురిపై కేసు నమోదు: నలుగురి అరెస్ట్
- వివరాలు వెల్లడించిన పెద్దపల్లి సీఐ కృష్ణ

ధర్మారం,జూన్3: కటికెనపల్లి గ్రామానికి చెందిన రేండ్ల నరేశ్ (40)పై కొందరు వ్యక్తులు ఆదివారం రాత్రి పదునైన ఆయుధాలతో హత్యాయత్నం చేశారు. క్షతగాత్రుడు కరీంనగర్ దవాఖానలో చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించి చనిపోయాడు. కేవలం 24 గంటల వ్యవధిలోనే పోలీసులు ఈ కేసును ఛేదించారు. నిందితులు ఎవరనేది నిర్ధారించారు. ధర్మారం మండల కేంద్రంలో పెద్దపల్లి సీఐ ఆర్ కృష్ణ సోమవారం వివరాలు వెల్లడించారు. కటికెనపల్లి మాజీ సర్పంచ్ కారుపాకల రాజయ్య అతని పదవి కాలంలో గ్రామపంచాయతీలో చేసిన అభివృద్ధి, సీసీ రోడ్ల నిర్మాణంలో అవినీతి జరిగిందని నరేశ్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. రెండు నెలల క్రితం రాజయ్య కుటుంబ సభ్యులపై చామనపల్లి చెందిన ఓ వ్యక్తితో అట్రాసిటీ కేసు పెట్టించాడు. దీంతో రాజయ్యతో పాటు అతని కొడుకులు కుమార్,వెంకటేశ్ నరేశ్‌ను చంపాలని నిర్ణయించుకున్నారు. ఇందుకు గ్రామానికి చెందిన బోనగిరి శ్రీనివాస్, పాతకుల బుచ్చి రాములు, జంగిలి చిన్న రవి సాయం కోరారు. పథకం ప్రకారం రాజయ్య ముందుగానే తన ఆరోగ్యం బాగాలేదనే సాకుతో హైదరాబాద్‌లోని ఓ దవఖానాలో చేరాడు. ఆదివారం రాత్రి కారుపాకల కుమార్, బోనగిరి శ్రీనివాస్, కారుపాకల వెంకటేశ్, పాటకుల బుచ్చి రాములు, చిన్న రవి కలసి రాజారాంపల్లిలోని ఓవైన్స్‌లో మద్యం తాగారు. అనంతరం రాములు, చిన్న రవి కలిసి గ్రామానికి వచ్చి నరేశ్ ఇంటి వద్ద రెక్కీ నిర్వహించారు. రాజయ్య చిన్న కుమారుడు వెంకటేశ్ అదే రోజు రాత్రి హైదరాబాద్ వెళ్లాడు. కారుపాకల కుమార్,బోనగిరి శ్రీనివాస్ నరేశ్ కొత్తగా నిర్మించుకుంటున్న ఇంటి వద్ద గల కిరాయి గది వద్దకు వెళ్లారు. ముందుగా కుమార్, ఆ తర్వాత శ్రీనివాస్ పదునైన ఆయుధంతో నరేశ్ దాడి చేశారు. నరేశ్ మరణించాడని భావించి వారిద్దరూ కలిసి గ్రామంలోని రాములు ఇంటికి వెళ్లారు. కాగా తీవ్ర గాయాలతో ఉన్న నరేశ్‌ను కుటుంబ సభ్యులు అదే రాత్రి కరీంనగర్‌కు 108లో ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించి సోమవారం తెల్లవారు జామున మృతి చెందాడు. ఈ ఘటన జరిగిన వెంటనే ఎస్ఐ సత్యనారాయణతో కలిసి దర్యాప్తు ముమ్మరం చేశారు. హత్య కేసును రాత్రికి రాత్రే ఛేదించినట్లు సీఐ తెలిపారు. నరేశ్ సోదరుడు సతీశ్ ఫిర్యాదు మేరకు మాజీ సర్పంచ్ రాజయ్య, కుమార్, వెంకటేశ్, బోనగిరి శ్రీనివాస్,పాటకుల బుచ్చి రాములు, జంగిలి చిన్న రవిపై కేసు నమోదు చేశామని సీఐ వివరించారు. కుమార్,శ్రీనివాస్,బుచ్చిరాములు,చిన్న రవిలను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

నరేశ్ పాడే మోసిన ఐప్ లక్ష్మణ్ కుమార్

నరేశ్‌పై హత్యాయత్నం జరిగిందనే సమాచారం తెలుసుకున్న ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం రాత్రి కరీంనగర్‌లోని దవాఖానకు వెళ్లి నరేష్ పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. తెల్లవారు జామున నరేశ్ మరణించటంతో పోస్టుమార్టం అనంతరం మృత దేహాన్ని కటికెనపల్లికి తీసుకు వచ్చారు. అంత్యక్రియల్లో లక్ష్మణ్ కుమార్ పాడె మోశారు. మండలంలోని కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి నివాళి అర్పించారు.

రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ అమలు చేయాలి

జ్యోతినగర్(రామగుండం), జూన్ 3: రామగుండం రైల్వే కాంట్రాక్ట్ కార్మికులందరికి చట్ట ప్రకారం బోనస్ అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎం రామాచారి డిమాండ్ చేశారు. సోమవారం రామగుండం రైల్వే వర్క్‌షాప్ వద్ద జరిగిన యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సౌత్ సెంట్రల్ రామగుండం రైల్వే డిపోలో వివిధ విభాగాల్లో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై ఈ నెల 1న సంబంధిత కాంట్రాక్టర్‌తో సీఐటీయూ అనుబంధ తెలంగాణ రైల్వే క్యాజువల్ కాంట్రాక్ట్ ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ మధ్య జరిగిన చర్చలను వివరించారు. కార్మికులకు జత బూట్లు, యూనిఫాం, పెరిగిన వీడీఏ ఏప్రిల్ నుంచి అమలు, వేతన స్లిప్పుల పంపిణీకి అంగీకారం కుదిరిందన్నారు. అలాగే కొత్త టెండర్‌లో సీ గ్రేడ్, అడిషనల్ మ్యాన్‌పవర్ కార్మికులకు బోనస్ చెల్లింపుకు ఒప్పందం జరిగిందని ఇంకాను ఆర్ఓహెచ్, హౌస్‌కీపింగ్, సైడింగ్ ఆర్ఓహెచ్ కార్మికులకు యాజమాన్యం నుంచి బోనస్ చెల్లింపులు చేపట్టాలన్నారు. వ్యాగిన్ క్లీనింగ్ కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇక్కడ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్ బిక్షపతి, ఎండీ యాసిన్, ఉప్పులేటి సరళ, కనుకుంట్ల తిరుపతి, ఇంజంపల్లి ప్రదీప్, మురళి, ఇప్తాకార్, రాజమౌళి, సాయి, అమృత, తదితరులు ఉన్నారు.

సమావేశం

అంతర్గాం, జూన్ 3: అంతర్గాం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎండీ అబ్దుల్ అలీమ్ సోమ వారం సమావేశం నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతపై చేపట్టనున్న శానిటేషన్ పనులను వివరించారు. భారీ వర్షాల తాకిడికి గురైన బాధితుల కోసం తీసుకోవాల్సిన రక్షణ చర్యలు, తదితర విషయాలపై క్లుప్తంగా చర్చించారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, ఏపీఓ, ఈసీ, టీఏ, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

రేపటి నుంచి సింగరేణిలో డ్రైవర్ల సమ్మె

మాట్లాడుతున్న అద్దె వాహనాల సంఘం నాయకులు

గోదావరిఖని, జూన్ 3: ఈనెల 5 నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నట్లు సింగరేణి ఆలిండియా భూ నిర్వాసితుల అద్దె వాహనాల సంఘం ఆర్జీ-1 అధ్యక్షుడు తోట సమ్మయ్య తెలిపారు. స్థానిక ప్ర